# నవ్విన పూలు

రచన:
శ్రీ తుమ్మల దాదారెడ్డి

రైలుకోసం నరీక్షించే ఓపిక సడలి పోతుంది ఆనందుకు. గాయిగాయిగావున్నా రాపోయే హాయికోసం ఇదంతా భరిస్తున్నాడు. చుట్టూ చూస్తున్నా ఏర్పాటున్న మొఖం కానరాక విసిగిపోతున్నాడు. పేపర్, చాయా, అంటూ వొకవైపు, భేలాభేలా అంటూ వొకడు, బాబూ! ధర్మం అంటూ కొందరు ఎవరి అరుపులు వారివి. ఇవన్నీ ఆనంద్ చెవిలో గింగురుమంటున్నాయి. బూట్‌కు పాలిస్ చేయమంటారా బాబూ! అంటూనే బూట్‌పై చేయిపెట్టి కూర్చున్నాడో కుర్రవాడు. వద్దనడం సభ్యత కాదనుకొని పావలా వాని మొఖాన కొట్టి కూర్చున్నాడు. ఛీ! ఛీ! ఎప్పుడుకాని నేను పోయినప్పుడే లేటు. ఏమి చేసేదుంది నా కర్మ అనుకొంటూ పేపర్ కొనుక్కోవడానికి నడచాడు. రెండు పత్రికలు కొనుక్కొని వచ్చి చదివేందుకని అల్లరికి దూరంగా పోయి సిమెంటు బెంచిపై కూర్చున్నాడు. చదువు సాగడం లేదు, ఆలోచనలు ఆగడం లేదు. ఊహాలు ఉడికిస్తున్నాయి. నీవచటికి పోగానే సిగ్గుతో కనుబొర్ర జేసుకొని వంకర చూపులు చూసే శ్రీమతికి ఏమి తీసుకెళ్తున్నావ్ అని అంతరాత్మ ప్రశ్న వేసింది. దానికి సమాధానం తొందరగానే దొరికింది. పూలంటే దానికిష్టం అవే తీసుకెళ్ళమని ఆత్మ చెప్పింది. లేచి పూలు కొనుక్కొచ్చి వొకమారు వాటిని వాసన చూచి (శ్రీమతి జడలో నున్నాయనుకొని) బ్యాగ్‌లో పెట్టుకొన్నాడు. ఇంతలోనే కొంటె మరదలు స్పీడుగావచ్చి చేరింది ఊహాల్లో. అచ్చు ఆమెతో నాకు వశపడదు అనుకొన్నాడు. ఇంకెన్ని రోజులలో నాకీ ట్రెయినింగ్? ఇది పానకంలో పుడకగా మారింది. ఆలోచనలను తరిమేస్తూ టన్‌టన్‌మని గంట మ్రోగింది. అబ్బ యిక గండం గడతేర బోతుంది అని, నిండుగా శ్వాసపీల్చాడు. ఇంకా అర గంట జరగాలి బుర్ర వేడెక్కింది చల్లబర్చేందుకు టీక్యాంటీన్ వైపు కదిలాడు. ఇంకా అర గంట అవడం లేదని గడియారాన్ని చూసుకొన్నాడు. అది నడవడం లేదు. హడావిడిలో కీ యివ్వడం మరచాడు. స్టేషన్‌లోనికి వెళ్ళి టైమ్ చూస్తే ఇంకా యిరవయి నిమిషాలు కావాలి రైలు రావడానికి. లోలోన రైలువారిని తిట్టుతూనే యధాస్థానానివచ్చి నిలుచున్నాడు. శ్రీమతి అందంగా అలంకరించుకొంటుందేమో? అయినా నేను వెళ్ళేది ఆమెకు ఏం తెలుసు? రేపు ఆదివారం కదా వస్తే రావచ్చని ఊహించక పోతుందా? చలాకీదే మరి ఊహించుతుంది. పెళ్ళయ్యాక గడిపింది రెండు నెలలే అయినా నన్ను పూర్తిగా అర్థం చేసుకొంది. మామగారు లేకుంటే బాగుండేది, వెదవ వాగుడులో పదకొండు గంటలదాకా గడుపుతాడు. ఇవ్వాళ ఏవూరికయినా పోతే బాగుండును నాకు అంత అదృష్టమా? అవుట్ బెల్ కావడంతో ఆలోచనలు పారిపోయి ఆనందం ఆవరించింది ఆనంద్‌కు ఝుక్ ఝుక్ మంటూనే గావుకేక వేస్తూ రైలు వచ్చి నిలిచింది. ఆతృతతో ఓ కంపార్ట్‌మెంట్‌లోకి చొరబడ్డాడు. రెండు నిమిషాల్లోనే కధ

లింది ఆనంద్‌లో తృప్తి మెదిలింది. లోన అంతా వాసన, చిన్న కంపార్ట్‌మెంటు అంతా బిచ్చగాళ్ళు నిండారు. తలుపు వద్దనే నిల్చుని తీయని తలుపులోకి జారిపోయాడు ఆనంద్. నేను పోతున్నాగాని వారి ఊళ్ళోని వారంతా ఏమనుకొంటారో ఏమో. గడియగడియకి వస్తున్నాడు వీడికిక పని లేదా? అంత లావయితే అక్కడికే తీసుకెళ్తే నయంకాదా! అని తప్పకుండా చెవులు కొరుక్కుంటారు. కొరుక్కోని, నాకేం నా బాధ వారికేం తెలుసు? తీసుకుపోదామంటే అది కుదరదు. నీ ట్రెయినింగ్ ఇక అయినట్టే అని అనేవారున్నారు. వికట సమస్య వచ్చినిలిచింది. స్టేషన్ వచ్చింది దిగి కంపార్టుమెంటు మార్చాడు. లోన విశాలంగా వుంది. కూర్చోను స్థలం దొరికింది. కూర్చుని నవల మొదలు పెట్టాడు. ఇంకా రెండు స్టేషన్ అగుపడగానే గుర్తొచ్చింది దిగేది ఇచటనే అని గబగబా దిగాడు గడియారం చూసుకొన్నాడు. ఆరున్నర అయింది. చిన్నగా చీకటి చేరుతోంది. మైల్‌నర నడవాలి. ఆకలి మెల్లగా చేరుతోంది. నడకసాగించాడు. ఉద్వేగం ఎక్కువవుతుంది. బ్యాగ్‌లో చేయిపెట్టగానే మేము భద్రంగానే ఉన్నామన్నట్లుగా చేతికి తగిలాయి పూలు. తృప్తిగా శ్వాసపీల్చి నడక హెచ్చించాడు. గుండె వేగం రెట్టింపవుతుంది. ఊరు దగ్గరయ్యింది. రెండు మూడు ఏర్పాటున్న ముఖాలు నమస్తే అంటే నమస్తే అంటూనే కదిలాడు. దరిద్రపోడు ఈ చివరనన్నా కట్టుకోలేదు ఇల్లు అని మామను తిట్టుకుంటూ ఊళ్లోవారి చూపును నెట్టుకుంటూ నడుస్తున్నాడు. ఇల్లు కనబడుతూంది వాళ్లు జిల్లుమంటుంది. చిన్న బావమరిది చూడగానే బావొచ్చాడు అంటూ లోనికి వురికాడు. చెంబులో నీళ్లు పట్టుకొని నమస్తే బావగారూ అంటూ మరదలు పిల్ల ఎదురొచ్చింది. ఆనంద్‌కు ఏమి మాట్లాడాలో తోచలేదు. నీళ్లనందుకొని కాళ్లు చేతులు కడుక్కొని లోనికెళ్ళి చుట్టు చూస్తూనే కూర్చున్నాడు. ఏమోయ్ అంతా క్షేమమేనా అంటూ గారపళ్ళు బయటపెట్టాడు మామగారు. చేతులు ఎత్తి ఆఁ క్షేమమేనని శ్రీమతి ఇంకా అగపడనందుకు ఆలోచిస్తున్నాడు ఆనంద్. మామ సోది మొదలుపెట్టాడు. ఆనంద్‌కు చిటచిటగావుంది. అమ్మాయి యివ్వాళనే దాని అమ్మక్క వెంట వెళ్ళింది. ఆనంద్ గుండెలో పెద్ద రాయిపడి నట్లయింది. తేరుకోకముందే లుంగీ కట్టుకోండి అంటూ మరదలు ఆదేశాన్నిచ్చింది. బ్యాగ్‌తో రూమ్‌లోకి నడిచాడు ఆనంద్. లుంగీకని బ్యాగు తెరువగానే బ్యాగులోని పువ్వులు పకపక మని నవ్వాయి.



మీడబ్బుకు విలువనిచ్చేది...
ఒలంపిక్ బ్లూబర్డ్ బనియన్లు
ఒలంపిక్ నిట్టింగ్ కంపెనీ-తిరుపూరు-638604